# నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

# నిజామాబాద్

ఆదివారం 12 నవంబర్ 2023 | NIZAMABAD | పేజీలు : 12
SUNDAY, NOVEMBER 12, 2023 | | PAGES







## కాంగ్రెస్ అహంకారానికి
# అడ్డూ అదుపు లేదు


ఎమ్మెల్సీ కవితను సన్మానిస్తున్న గోసంగి కులస్తులు

- బీసీల సీట్లను కోట్లకు అమ్ముకున్నది
- పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి రేటెంత రెడ్డిగా మారాడు
- కేసీఆర్‌పై పోటీతో ఈటల, రేవంత్‌కు వాతలే
- హ్యాట్రిక్ సీఎంగా కేసీఆర్ రికార్డు సృష్టిస్తారు
- గోసంగి ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

12 లో..

- కామారెడ్డిలో కాంగ్రెస్‌కు పరాభవం
- తేలి పోయిన రేవంతం తొలి కార్యక్రమం
- తీవ్ర నిరాశలో రేవంత్ రెడ్డి, షబ్బీర్ అలీ
- పట్టించుకోని కామారెడ్డి నియోజకవర్గ జనం

# పేలని పటాకు..



మాటలు కోటలు దాటుతాయి.. చేతలు గడప కూడా దాటవన్నట్లు మారింది కాంగ్రెస్ పార్టీ తీరు. కామారెడ్డి నియోజకవర్గంలో సీఎం కేసీఆర్‌పై పోటీకి దిగిన పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి బీసీ డిక్లరేషన్ పేరిట నిర్వహించిన తొలిసభ జనంలేక వెలవెలబోయింది. మరోవైపు ఈ పరిణామంతో ఉన్న కాస్త క్యాడర్ సైతం అంతర్మథనంలో పడిపోయింది. కేసీఆర్‌ను ఢీకొడతానని బీరాలు పలికిన షబ్బీర్ తోక ముడిచి నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గానికి వెళ్లిపోవడంతో క్యాడర్‌ను ముందుకు నడిపించే వారే కరువయ్యారు. శుక్రవారం నిర్వహించిన రేవంత్‌రెడ్డి సభే ఇందుకు నిదర్శనంగా నిలుస్తున్నది. కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యతో పాటు పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి, ఇతర సీనియర్ నాయకులు ఎవ్వరినీ ఇక్కడి జనం పట్టించుకోలేదు. దీంతో బీఆర్ఎస్‌కు కనీస పోటీ కూడా లేదని తేటతెల్లం అయ్యింది. బీసీ డిక్లరేషన్ సభ అట్టర్ ఫ్లాప్ కావడంతో హస్తం క్యాడర్ పరేషాన్‌లో పడిపోయింది.

–నిజామాబాద్, నవంబర్ 11, (నమస్తే తెలంగాణ ప్రతినిధి)

మధ్య పేజీల్లో

-మధ్య పేజీల్లో..

## రోగుల పాలిట దైవం..
# కేసీఆర్




- రాష్ట్రంలో ప్రభుత్వ వైద్యరంగ అభివృద్ధి
- తెలంగాణలో మారిన ప్రజల జీవన శైలి
- బీఆర్ఎస్‌ను కాపాడుకోవడం ప్రజల బాధ్యత
- 'నమస్తే తెలంగాణ'తో హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ చైర్మన్ డాక్టర్ బద్దం మధుశేఖర్

రాష్ట్రం ఏర్పడిన తర్వాత వైద్యరంగంలో ఎన్నో విప్లవాత్మక మార్పులు వచ్చాయని.. కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు ప్రజల చెంతకు చేరాయని హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ చైర్మన్ డాక్టర్ బద్దం మధు శేఖర్ అన్నారు. మానవీయ కోణంలో సీఎం కేసీఆర్ ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేశారని వివరించారు. ముఖ్యంగా వైద్యరంగానికి పెద్దపీట వేశారన్నారు. బస్తీ, పల్లె దవాఖానలతో పేద, మధ్యతరగతి ప్రజలకు వైద్యం మరింత చేరువైందన్నారు. ప్రభుత్వ దవాఖానల్లో అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. ' నమస్తే తెలంగాణ' తో ప్రత్యేకంగా ముచ్చటించిన ఆయన.. కేసీఆర్ ప్రభుత్వం పదేండ్లలో వైద్య, వ్యవసాయ రంగం, ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలపై, బీఆర్ఎస్ మూడోసారి గెలవాల్సిన ఆవశ్యకత గురించి వివరించారు.

–ఆర్మూర్, నవంబర్ 11

## ఆనంద రవళి.. దీపావళి

నేడు దీపావళి
-మధ్యపేజీల్లో..

